Format C-7
(For political parties to publish in the newspapers, social media platforms & website of the party)

Information regarding individuals with pending criminal cases, who have been selected as candidates, along with the reasons for such selection, as also as to why other individuals without criminal antecedents could not be selected as candidates. (As per the Commission's directions issued in pursuance of the Order dated13.02.2020 of the Hon'ble Supreme Court in contempt petition(C) no. 2192 of 2018 in WP(C) no. 536 of 2011)

Name of Political Party : YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY
***Name of the Election : Andhra Pradesh Legislative Assembly**
Name of State/ UT : ANDHRA PRADESH
Name of the Constituency - 21 - Visakhapatnam EAST Assembly Constituency
Name of the candidate - MULLAPUDI VEERA VENKATA SATYANARAYANA

Sl. No			
1.		Criminal antecedents	
	a.	Nature of the offences	U/Sec 188 IPC
	b.	Case no.	FIR No. 115/2024
	c.	Name of the Court	IV ACMM
	d.	Whether charges have been framed or not (Yes/No)	NO
	e.	Date of conviction, if any	Not Applicable
	f.	Details of punishment undergone, if any	Not Applicable
	g.	Any other information required to be given	Not Applicable
2		The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words)	The candidate is a good social worker and is popular among the general public and incumbent member of the Lok Sabha
3		Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words)	The candidate is popular among the public and has undertaken several social activities. Moreover, all these cases are politically motivated

Name of Political Party : YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY
***Name of the Election : Andhra Pradesh Legislative Assembly**
Name of State/ UT : ANDHRA PRADESH
Name of the Constituency - Visakhapatnam North Assembly Constituency
Name of the candidate - KANNAPARAJU KAMMILA

Sl. No					
1.		Criminal antecedents			
	a.	Nature of the offences			
	b.	Case no.	FIR No. 83/2023 OF II TOWN P.S, VISAKHAPATNAM	CC No. 2412/2019 (FIR NO.191/2019 OF IVTH TOWN P.S)	FIR No. 649/2018 Of AIRPORT P.S, VISAKHAPATNAM
	c.	Name of the Court	NIL	ACMM, VISAKHAPATNAM	NIL
	d.	Whether charges have been framed or not (Yes/No)	NIL	NIL	NIL
	e.	Date of conviction, if any	NIL	NIL	NIL
	f.	Details of punishment undergone, if any	NIL	NIL	NIL
	g.	Any other information required to be given	U/s 354,323,509,341,326(A), 326(B),506 r/w 147,120b r/w 34 IPC, 156(3) crPC On 21.04.2023 at 10.00 Hrs. at women's College, South Jail Road, Visakhapatnam all the accuser present raised slogans and misbehaved with the complainant and others abused in vulgar language with an intention to outrage their modesty and pushed and cot hold her tuft and removed her chunny and threatened her to kill. K K RAJU shown as A-2	U/s 188,171,341 IPC,34PA-1861. On 11.04.2019 at 18.00 hrs at Main Gate, GVMC Primary School, Railway New Colony, Polling Stations shouting heavily slogns against elections and restrained voters. K K RAJU shown as A-2	U/s 341,427 r/w 34 IPC On 25.10.2018 at 14.50 hrs at airport Junction on NH-16 Road blocked and restrained the moving vehicles and also Team Indis Players Bus .K K RAJU shown as A-1.
2.		The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candi date, and not mere "winnability" at the polls (not more than 100 words)	The candidate has done some remarkable work in this constituency which made him extremely popular among common people. The candidate is known for this public service and is available for common people. Seeing his development-oriented image, the Congress party has decided to field him from this seat.		
3.		Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words)	By virtue of his work for the common man and considering that the cases against him are political motivated, he has been preferred over others. The matter is under trail.		

Name of Political Party : YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY
***Name of the Election : Andhra Pradesh Legislative Assembly**
Name of State/ UT : ANDHRA PRADESH
Name of the Constituency - Visakhapatnam South Assembly Constituency
Name of the candidate - GANESH KUMAR VASUPALLI

Sl. No.						
1.		Criminal antecedents				
	a.	Nature of the offences				
	b.	Case No.	1. Cr.No.364/ 2019 pending with Air Port Zone Police Station, Kancharapalem, Visakhapatnam	2. Clr Appeal 635/2023.	3.C.C.No. 8/2022	C.C 10/2022
	c.	Name of the court	No	before the Honourable High Court of Andhra Pradesh Amaravathi	before the Honourable Special Court for MPs and MLAs held at Vijayawada	before the Honourable Special Court for MPs and MLAs at Vijayawada
	d.	Whether charges have been framed or not (Yes/No)	No	charges framed the Honourable I Additional Metropolitan Sessions Judge at Visakhapatnam in year 2022	No	No
	e	Date of conviction, if any		11-12-2023	No	No
	f	Details of punishment		Six months Rigorous imprisonment and fine of Rs. 5000/-	No	No
	g	Any other information require to be given		private complaint filed by one Mr. Bora Rama Chandra Reddy and it was numbered as C.C 381/2009 and it was committed and made over to Additional Metropolitan Sessions Judge as S.C 92/2019 the Honourable Court convicted the accused for imprisonment for a period of six months and amount fine of Rs.5000/- the same was suspended by the Honourable High Court until disposal of Crl. Appeal No.635/2023	No	No
2		The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words)	The selected candidate is a very senior sincere and dedicated party worker who has already been on various important positions as elected member of AMC			
3		Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words)	As a senior party worker he had an edge over other individuals considering the fact that whatever charges are alleged in the charge sheet have no substance and are purely with a vindictive approach and personal vendetta being waged by his political enemies. The case is long pending and party believes that there will be no adverse outcome against the alleged accused.			

Sd/ **Lella Appi Reddy**
State General Secretary
Yuvajana Sramika Rythu Congress Party

సాక్షి విశాఖపట్నం

గురువారం । 2 । మే । 2024



చందనోత్సవంలో సామాన్య భక్తులకు పెద్దపీట 8లో



పక్కాగా అభ్యర్థుల ఆర్థిక లావాదేవీల రిజిస్టర్లు 8లో



డయల్ యువర్ సీపీకి 17 ఫిర్యాదులు 8లో

పాయకరావుపేట సభకు హాజరైన అశేష జనవాహిని.. ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



- పాయకరావుపేటలో ఉప్పొంగిన అభిమాన సంద్రం
- సూర్యమహల్ జంక్షన్‌లో సీఎం వైఎస్ జగన్ సభకు పోటెత్తిన జనం
- మండుటెండలోనూ వెల్లువెత్తిన అభిమానం
- 59 నెలల్లో చేసిన మేలు వివరించిన ముఖ్యమంత్రి
- చంద్రబాబు మోసాలపై నిప్పులు
- చంద్రబాబు చేస్తున్న కుట్రలు, బూటకపు వాగ్దానాలపై చెణుకులు
- వైఎస్సార్‌సీపీని మళ్లీ గెలిపించడానికి మేమంతా సిద్ధం అంటూ ప్రజల హర్షధ్వానాలు

వన్స్ మోర్.. సీఎం సార్

సాక్షి, అనకాపల్లి: **పాయకరావుపేటను జన సునామీ ముంచెత్తింది. బుధవారం జరిగిన సీఎం వైఎస్ జగన్‌మోహ**న్‌రెడ్డి బహిరంగ సభకు ప్రజలు పోటెత్తారు. సూర్యమహల్ జంక్షన్‌లో అభిమాన జనతరంగం ఉప్పొంగింది. మిట్ట మధ్యాహ్నం.. భగభగమంటూ నిప్పులు చెరుగుతున్న సూర్యుడు... 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రత.. అయినా లెక్క చేయ కుండా తమ అభిమాన నేతను చూసేందుకు పాయకరావుపేట, యలమంచిలి, తుని నియోజకవర్గాల నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. వారి కేరింతలు..కరతాల ధ్వనులు, నినాదాలతో సభప్రాంగణం హోరెత్తింది. పాయకరావుపేట సూర్యమహల్ జంక్షన్ నుంచి జాతీయరహదారిపై వై జంక్షన్ వరకూ రహదారులు కిక్కిరిశాయి.

సీఎం పర్యటన సాగింది ఇలా..

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయనగరం జిల్లా బొబ్బిలిలో సభ ముగించుకుని మధ్యాహ్నం 2 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి పాయకరావుపేటలో మంగవరం రోడ్డు సమీపంలో గల హెలిప్యాడ్ వద్దకు చేరుకున్నారు. **అక్కడ నుంచి రోడ్డు మార్గాన 2.13 గంటలకు పాయకరావుపేట సూర్యమహల్ జంక్షన్ వద్ద సభాస్థలికి చేరుకున్నారు. మధ్యాహ్నం 2.20 గంటల నుంచి 2.53 గంటల వరకూ బహిరం**గ సభ జరిగింది. ప్రసంగం తరువాత సీఎం అక్కడ నుంచి 3.05 గంటలకు బయ లుదేరి హెలిప్యాడ్ వద్దకు చేరుకున్నారు. అక్కడ నుంచి 3.15 గంటలకు హెలికాప్టర్‌లో ఏలూరు బయలుదేరారు.

మళ్లీ మళ్లీ మీరే సీఎం కావాలి

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగం ఆద్యంతం ప్రజలను ఉర్రూతలూగించింది. అరగంట పాటు సాగిన ప్రసంగానికి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. ఒకవైపు చంద్రబాబు చేస్తున్న కుట్రలు, బూటకపు వాగ్దానాలను చీల్చి చెండాడుతూనే.. మరోవైపు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు గుర్తు చేశారు. చంద్రబాబు కుయుక్తులు చిత్తు చేసేందుకు, ఎల్లో మీడియా దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు 'మేము సైతం సిద్ధం' అంటూ జనం నినదించారు. సీఎం ప్రసంగిస్తున్నంత సేపు అభిమానులు ఉత్సాహంగా కనిపించారు. సీఎం జగన్ ప్రసంగిస్తు న్న సమయంలో వన్స్ మోర్ సీఎం సార్ అన్న నినాదాలతో



అక్కచెల్లెమ్మల ఆనందం

సభాప్రాంగణం మార్మోగిపోయింది. అన్నా.. నిన్ను సీఎంగా చేసుకునేందుకు మేమంతా సిద్ధం అంటూ ప్లకార్డులతో హోరెత్తించారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు, జనసేన, బీజేపీ కూటమి మేనిఫెస్టో పేపర్‌ను చూపిస్తూ .. బాబు చేసిన మోసాలను సీఎం జగన్ వివరిస్తుంటే.. చంద్రబాబు వద్దు.. జగనన్నే ముద్దు అంటూ జనం నినాదాలు చేశారు. ఎన్నికలకు సిద్ధమా..? అని సీఎం జగన్ అన్న వెంటనే... మేమంతా సిద్ధమని సభలో ఉన్న వారంతా ఉత్సాహంగా బదులిచ్చారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను పరిచయం చేసిన సీఎం

'మన పార్లమెంట్ అభ్యర్థిగా మీలో ఒక్కడైన మీ లోకల్‌ని...ముత్యాలనాయుడిని నిలబెడుతున్నాను. **మీ చల్లని ఆశీస్సులు..దీవెనలతో ఆశీర్వదించండి' అని సీఎం కోరారు. పాయకరావుపేట నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్న కంబాల జోగులు సౌమ్యుడు, మంచివాడు అన్నకు మీ ఆశీస్సులుండాల**న్నారు. వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, ఉమ్మడి విశాఖ జిల్లా డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ తిప్పల నాగిరెడ్డి, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు, పార్టీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీ సం రామకృష్ణ, ఎంఎస్ఎంఈ చైర్మన్ సూర్యనారాయణరాజు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొండా రాజీవ్‌గాంధీ, మత్స్యకార నాయకుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

చేపల వల బహూకరణ

సీఎం జగన్‌కు మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చోడిపల్లి శ్రీనివాస్ చేపల వల, టోపీ బహూకరించారు. టోపీని జగనన్న తలపై ఉంచి మత్స్యకారులు మురిసిపోయారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వేటనిషేధ కాలంలోనే రూ.10 వేల మత్స్యకార భరోసా ఇచ్చి తమ ఇళ్లలో ఆకలి కేకలు లేకుండా చేశారని కృతజ్ఞతలు తెలిపారు.

అవినీతిపరుడు గంటాతో కలిసి పనిచేయలేను

- పార్టీ ద్రోహికి టికెట్ ఇవ్వడం బాధాకరం
- రియల్ ఎస్టేట్ వ్యాపారులతో భీమిలి టీడీపీ నిండిపోయింది
- ఆనందపురం మండల టీడీపీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాస్ రాజీనామా



తగరపువలస : ''గంటా ఒక అవినీతి పరుడు. తెలుగుదేశం పార్టీకి పెద్ద ద్రోహి. అలాంటి వ్యక్తికి భీమిలి టికెట్ ఇచ్చి.. టీడీపీ కోసం నిరంతరం శ్రమించిన వారందర్నీ అవమానించారు. ఈయన వ్యవహారాలు తెలిసినా.. టికెట్ ఇవ్వడం చాలా మనస్తాపానికి గురిచేసింది. ఇప్పుడు భీమిలి నియోజకవర్గంలో టీడీపీని రియల్ ఎస్టేట్ వ్యాపారులతో నింపేస్తున్నారు. ఇది చాలా దుర్మార్గం. గంటాలాంటి వ్యక్తి ఉన్న పార్టీలో ఇమడలేను. అందుకే రాజీనామా **చేస్తున్నాను..'' అంటూ** ఆనందపురం మండల **టీడీపీ అధ్యక్షుడు బొ**ద్దపు శ్రీనివాస్ రాజీనామా **లేఖను బుధవారం** రాత్రి విడుదల చేశారు. ఈ **మేరకు ఆయన పార్టీ** జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీకి **తన రాజీనామా లేఖ**ను పంపించారు. ఈ సందర్భంగా **ఆయన మాట్లా**డుతూ గతంలో గంటా శ్రీనివాసరావు అవినీతి పాలన ఇంకా తమ కళ్ల ముందే కనిపిస్తుందన్నారు. అలాంటి అవినీతిపరుడు, పార్టీ ద్రోహికి అధిష్టానం తిరిగి భీమిలి సీటు కేటాయించడం దుర్మార్గమన్నారు. ప్రస్తుత ఎన్నికల సందర్భంగా మండల ఇన్‌చార్జులుగా రియల్ ఎస్టేట్ సంస్థల అధిపతులను నియమించడం మరింత బాధ కలిగించిందన్నారు. కొన్ని రోజులుగా పార్టీలో జరుగుతున్న వ్యవహారాలు, టికెట్ కేటాయింపు అంశం కారణాలతో పార్టీ సభ్యత్వానికి, పదవికి రాజీనామా చేస్తున్నట్టు తెలిపారు. గంటా లాంటి అవినీతిపరుడితో పని చేసేందుకు భీమిలి టీడీపీలో ఎవరూ ఇష్టంగా లేరని శ్రీనివాస్ చెప్పకనే చెప్పారు. 2014–19 మధ్య భీమిలిలో అవినీతి వ్యవహారాలు నడిపించిన గ్యాంగ్‌నంతటినీ ఇప్పటికే ఒక చోట చేర్చుకున్న గంటా శ్రీనివాసరావు వ్యవహారశైలిపై టీడీపీ నేతలంతా గుర్రుగా ఉన్నారన్నారు. గంటాను భీమిలి నుంచి తరిమికొడితే తప్ప.. నియోజకవర్గం బాగుపడదని వారంతా ఆక్రోశంతో రగిలిపోతున్నారని తెలిపారు.

విశాఖ రాజధానితోనే ఉత్తరాంధ్ర అభివృద్ధి

వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ

డాబాగార్డెన్స్: విశాఖ పరిపాలనా రాజధాని **అయితే ఉత్తరాంధ్ర** సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ పేర్కొన్నారు. నగరంలోని సుబ్బలక్ష్మీనగర్ కల్యాణ మండపంలో బుధవారం జీవీఎంసీ వర్కర్స్, లేబర్ యూనియన్ (వైఎస్సార్‌టీయూసీ అనుబంధం) గౌరవ అధ్యక్షుడు మహాదేవ్ ఆనందరావు ఆధ్వర్యంలో 'రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మళ్లీ కావాలి'అంటూ నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ముందుగా కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. 135 ఏళ్ల కిందట 8 గంటల పని దినం కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఔట్‌సోర్సింగ్ విధానంతో ఉద్యోగులకు తక్కువ వేతనాలు ఇచ్చారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మళ్లీ వస్తే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు రూ.25 వేలు ఇస్తుందన్నారు. విశాఖలో మెట్రో రైల్ ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభం కానుందని, రూ.200 కోట్లతో ఐటీ టవర్స్ నిర్మాణం చేపట్టారన్నారు. రాష్ట్రంలో 17 మెడికల్



మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ

కళాశాలలు, ఫిషింగ్ హార్బర్లు, ఇనార్బిట్ మాల్ పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. విశాఖ పోర్టు దేశంలోనే రెండో స్థానంలో ఉందని, బెంగుళూర్, హైదరాబాద్ తరహాలో విశాఖ అభివృద్ధి చెందుతుందన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు మాట్లాడుతూ 7 నియోజకవర్గాలు, విశాఖ, అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. యూనియన్ గౌరవ అధ్యక్షుడు మహాదేవ్ ఆనందరావు మాట్లాడుతూ ముందుగా కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. విశాఖ మరింత అభివృద్ధి చెందాలంటే బొత్స ఝాన్సీని ఎంపీగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు సురేష్, సోమేష్, శ్రీనివాస్, లక్ష్మణ్, సత్యం, అధిక సంఖ్యలో జీవీఎంసీ వర్కర్లు పాల్గొన్నారు.

కాపులకు 18 శాతం సీట్లు కేటాయించిన వైఎస్సార్‌సీపీకే మా మద్దతు

కాపునాడు జిల్లా అధ్యక్షుడు తోట రాజీవ్

గాజువాక : సార్వత్రిక ఎన్నికల్లో కాపులకు 18 శాతం సీట్లు కేటాయించిన వైఎస్సార్ సీపీకే తమ మద్దతు అని కాపునాడు జిల్లా అధ్యక్షుడు తోట రాజీవ్ తెలిపారు. గాజువాకలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్సార్ సీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో కాపులకు 31 అసెంబ్లీ, 5 పార్లమెంట్ స్థానాలను కేటాయించి సామాజిక న్యాయం పాటించారన్నారు. ఎన్డీఏ కూటమి కేవలం 11.5 శాతం టికెట్లు ఇచ్చి కాపులకు ద్రోహం చేసిందన్నారు. చంద్రబాబు ఈ ఎన్నికల్లో కాపులకు కేవలం 7.5 సీట్లు ఇచ్చి తీరని అన్యాయం చేశారన్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల విశాఖలో సమావేశమైన కాపు రాష్ట్ర జేఏసీ ఈ ఎన్నికల్లో కాపులకు ఎక్కువ శాతం టికెట్లు ఇచ్చిన పార్టీలకు తమ మద్దతు ఉంటుందని ప్రకటించిందన్నారు. అందువల్ల 31 అసెంబ్లీ స్థానాలు, 5 పార్లమెంట్ స్థానాలను కేటాయించిన సీఎం జగన్‌ను కలిసి మద్దతు తెలిపినట్లు వెల్లడించారు.

అణగారిన వర్గాలకు చంద్రబాబు అన్యాయం

చంద్రబాబు అటు కాపులకు, ఇటు బీసీలకు, అణగారిన వర్గాలందరికీ తీరని ద్రోహం చేయడంతోపాటు కాపులపై, చివరకు జనసేన పార్టీపైనా కక్ష సాధిస్తున్నారన్నారు. చంద్రబాబు కుట్ర రాజకీయం చేసి జనసేనకి కేవలం 24 సీట్లు కేటాయించారన్నారు. ఆ తర్వాత మరో మూడు సీట్లు తగ్గించి 11 మంది టీడీపీ నాయకులకు జనసేన నుంచి సీట్లు వచ్చేలా మంత్రాంగం నడిపారన్నారు. ఇది జనసేన పార్టీని, ఆ పార్టీ శ్రేయోభిలాషులను అవమానపరిచిందన్నారు. ఇప్పటి వరకు ఏ రాజకీయ పార్టీ కూడా తూర్పు కాపు మహిళకు విశాఖ ఎంపీ సీటు కేటాయించలేదని, సీఎం జగన్ మాత్రం బీసీ సామాజికవర్గానికి ఎంతో గౌరవం ఇచ్చి పెద్దపీట వేశారన్నారు. అందువల్ల యావత్ విశాఖ జిల్లా సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయనకు మద్దతుగా నిలుస్తోందన్నారు. విద్యావంతురాలైన బొత్స ఝాన్సీలక్ష్మి ఇక్కడున్న అద్భుతమైన వనరులతో విజన్ వైజాగ్‌ను అమలు పరుస్తారన్నారు. జిల్లా రాజకీయాల్లో ఓ బ్రాండ్ కలిగి ఉన్న గుడివాడ గురునాథరావు కుమారుడు అమర్‌నాథ్‌కు గాజువాకలో టికెట్ ఇవ్వడం హర్షణీయమన్నారు. ఈ కారణాలతోనే అమర్‌నాథ్‌కు, ఝాన్సీ లక్ష్మికి కాపు, బీసీ వర్గాలు మద్దతు తెలుపుతున్నాయన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తోట రాజీవ్

పవన్‌ను ఓడించాలని పల్లా ప్రచారం చేయలేదా?

ప్రతిపక్షాలు సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం గురించి మాట్లాడకుండా తమ స్వలాభం కోసం నీచరాజకీయాలు చేస్తున్నాయ ని తోట రాజీవ్ అన్నారు. గుడివాడ కుటుంబ అభిమానులు, పవన్ కల్యాణ్‌ను ఇష్టపడేవారు ఓ కార్యక్రమంలో పవన్ కల్యాణ్, అమర్‌నాథ్ ఫోటోలను కలిపి పోస్టర్ వేశారని, దీనిపై క్షమాపణ చెప్పాలని కోరడం వారి చౌకబారుతనానికి నిదర్శమన్నారు. 2019 ఎన్నికల్లో గాజువాక టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన పల్లా శ్రీనివాసరావు అప్పటి ప్రచారంలో ఓటు తనకు వేయాలని, లేని పక్షంలో స్థానికులకు మాత్రమే వేయాలంటూ ప్రచారం చేసి పవన్ ఓటమికి కారణమయ్యారన్నారు. దీనికి పల్లా ఎన్నిసార్లు క్షమాపణ చెప్పాలని ప్రశ్నించారు. జనసేన అనకాపల్లి ఇన్‌చార్జి భాస్కరరావు పార్టీకి రాజీనా మా చేస్తే ఆ పార్టీతో పొత్తులో ఉన్న బీజేపీ ఆయన్ని తమ పార్టీలో చేర్చుకుందన్నారు. ఇది ఏ పొత్తు ధర్మం అని అన్నారు. టీడీపీ, చంద్రబాబు కోసం త్యాగాలు చేసిన పవన్‌ను పిఠాపురంలో టీడీపీ నాయకులు, క్యాడర్ చేసిన అవమానించడం సమంజసమేనా అని ప్రశ్నించారు. కాపు సంఘాల నాయకులు తమ్మిన నాయుడు, ఈటి రంగారావు, పెదిరెడ్ల ఈశ్వరరావు, పుల్లయ్య నాయుడు, ఉంగరాల శ్రీను, ఇరోతి గణేష్, ఇల్లపు రాము, భార్గవ నాయుడు, నాగిశెట్టి శ్రీను, బొండా రాజు, కొసిరెడ్డి గణేష్, ఎ.నరేంద్ర రావు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ 83.46 శాతం పూర్తి

మహారాణిపేట: సామాజిక భద్రత పింఛన్ల ఇంటింటా పంపిణీ బుధవారం సాయంత్రం 6 గంటల సమయానికి జిల్లాలో 83.46 శాతం పూర్తయింది. జిల్లాలో మొత్తం పింఛన్‌దారులు 1,64,899 మంది ఉండగా.. వీరికి రూ.49,77,74,500 అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఇందులో 1,22,278 మంది బ్యాంక్ ఖాతాలకు రూ.36,68,40,000లను జమ చేయడానికి చర్యలు చేపట్టారు. మిగిలిన 42,621 మంది పింఛన్‌దారులకు రూ.13,09,34,000లను వారి ఇంటి వద్దనే అందించేందుకు ఏర్పాట్లు చేశారు. బుధవారం సాయంత్రానికి 42,621 మందిలో 35,570 మందికి రూ.13,09,34,000 అందజేశారు. మేడే సందర్భంగా బ్యాంకులకు సెలవు కావడంతో డీబీటీ పద్ధతిలో 7 శాతం మందికి వారి ఖాతాల్లో జమ అయినట్లు డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శోభారాణి తెలిపారు. ఈ నెల 5వ తేదీ నాటికి పింఛన్ల పంపిణీ ప్రక్రియ పూర్తి చేస్తామని వివరించారు.



పెదజాలారిపేటలో పింఛను సొమ్ముతో దివ్యాంగులు

కిందకు దిగండిరా.. జెండా కూలీల్లారా..!

- జనసేన శ్రేణులకు చుక్కలు చూపిస్తున్న 'గంటా' బ్యాచ్
- పక్కన జెండా ఎగరేస్తే చితక్కొట్టడమే..
- ప్రచార రథం ఎక్కినా మెడపట్టుకు గెంటేస్తున్న వైనం
- అవమాన భారంతో కుంగిపోతున్న గాజుగ్లాసు శ్రేణులు
- బాధలు చెబుతున్నా పట్టించుకోని సందీప్
- పూర్తిగా గంటా అనుచరుడిలా సందీప్ వ్యవహరిస్తున్నారంటూ విమర్శలు

'మీరు అష్ట్రాల్ జెండా కూలీలు మాత్రమే. మా పక్కన నిలబడే అర్హత మీకెక్కడిది. కిందకు దిగండి.. మీరు మా భ'జనసేన'లా ఉండాలే తప్ప.. పక్కన ఉండాలని అనుకోవద్దు..'

ఇదీ భీమిలిలో జెండా మోస్తున్న గాజు గ్లాసు కార్యకర్తలకు గంటా శ్రీనివాసరావు బ్యాచ్ చేతుల్లో అడగడుగునా ఎదురవుతున్న పరాభవం.

సాక్షి, విశాఖపట్నం : పొత్తుల్లో భాగంగా భీమిలి సీటును టీడీపీ చేతుల్లో పెట్టిన జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్.. ఆ తర్వాత జరుగుతున్న పరిణామాలకు మాత్రం తనకేం సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. టీడీపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన గంటా శ్రీనివాసరావు.. అసలు జనసేన తమ కూటమి కాదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఆ పార్టీ నేతలను పక్కన పెట్టేశారు. పొత్తు ఉందని ప్రచారానికి వెళ్తున్న ఆ పార్టీ నేతలకు.. గంటా బ్యాచ్ చేతుల్లో ప్రతి రోజూ ఘోర అవమానాలు ఎదురవుతున్నాయి. గాజు గ్లాసుతో జెండా కనిపిస్తే చాలు.. గంటా బ్యాచ్ వారిపై విరుచుకుపడుతోంది. వారి తప్పు లేకపోయినా.. వారితో వాగ్వాదం పెట్టుకుంటున్నారు. ఎవరైనా ఎదురు తిరిగి సమాధానం ఇస్తే చాలు టీడీపీ శ్రేణులు మూకుమ్మడిగా జనసేన కార్యకర్తలపై దాడులకు తెగబడుతున్నారు. వారం రోజుల క్రితం మధురవాడలో టీడీపీ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న జనసేన శ్రేణులకు దెబ్బలే మిగిలాయి. జీవీఎంసీ 6వ వార్డులో గంటా, భరత్ ఎన్నికల ప్రచారం జరుగుతుండగా.. బైక్ ర్యాలీగా వచ్చిన వారిలో టీడీపీ, జనసేన కార్యకర్తల బైక్‌లు ఒకదానికొకటి ఢీకొట్టుకున్నాయి. ఇదే అదనుగా భావించిన గంటా బ్యాచ్.. అక్కడ గాజు గ్లాస్ జెండా పట్టుకొని ఉన్న ప్రతి ఒక్కరిపైనా చేయిచేసుకున్నారు. దొరికిన జనసేన కార్యకర్తను దొరికినట్లే చితక్కొట్టారు. చివరికి తమని జనసేన కార్యకర్తలు గాయపరిచారంటూ టీడీపీ శ్రేణులు పీఎంపాలెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో గ్లాస్ బ్యాచ్ అవాక్కైంది. ప్రచారానికని పిలిచి.. కొట్టారంటూ పంచకర్ల సందీప్ వద్ద వాపోయినా.. తనకేం సంబంధం లేదన్నట్లుగా తప్పించుకున్నట్లు తెలుస్తోంది.



జనసేన మండల ఉపాధ్యక్షుడు సూర్రెడ్డిని ప్రచార రథం నుంచి కిందకు లాగేస్తున్న టీడీపీ నాయకులు

రథం ఎక్కే అర్హత మీకెక్కడిదిరా..?

తాజాగా మరో చేదు అనుభవం గ్లాసు కార్యకర్తలకు ఎదురైంది. భీమిలి మండలం తాళ్లవలస పంచాయతీలో గంటా శ్రీనివాసరావు ప్రచారం సందర్భంగా యాతపేటలో మంగళవారం రాత్రి ర్యాలీ నిర్వహించారు. అప్పటికే ప్రచార రథంపై జనసేన మండల ఉపాధ్యక్షుడు ఎరుసు సూర్రెడ్డి తన అనుచరులతో కలిసి ఉన్నాడు. ఇది చూసిన టీడీపీ నేతలు డీఎస్ రాజు, కోరాడ రమణ తదితరులు సూర్రెడ్డితో పాటు మిగిలిన జనసేన శ్రేణుల్ని కిందకి దిగండి అని హుకుం జారీ చేశారు. మేం ప్రచారం చేస్తామని జెండాలు పైకెత్తడంతో.. అసహనానికి గురైన గంటా వర్గం.. గ్లాసు సేనని ప్రచార రథం నుంచి కిందకు లాగేశారు. అసలు మిమ్మల్ని ఎవడ్రా బండి ఎక్కించింది. ఎక్కించిన వాడికీ బుద్ధిలేదు.. ఎక్కిన మీకు బుద్ధి లేదు.. మీకంత అర్హతెక్కడిదిరా.. పొండిరా ఇక్కడి నుంచి.. కిందకెళ్లి.. మీ జెండాలు ఊపేసుకోండి.. అంటూ దూషించడంతో.. అందరి ముందు తీవ్ర అవమాన భారంతో వెనుదిరిగారు.

ఈ వ్యవహారాన్ని సందీప్ దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే గంటాకు సందీప్ అమ్ముడుపోయారంటూ ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో జనసేన శ్రేణులు తమకు జరిగిన అవమానం గురించి చెప్పినా పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. సందీప్ కూడా గంటా అనచరుడిలా వ్యవహరిస్తున్నారన్న విమర్శలూ వెల్లువెత్తుతున్నాయి.

అడుగడుగునా అవమానాలు భరించాలా..?

పవన్ కల్యాణేమో పొత్తులో ఉన్నామంటారు.. వీళ్లేమో జెండా కూలీలని అవమానిస్తున్నారు.. ఒక పార్టీలో ఉండి కూడా ఎందుకీ బతుకులు అన్నట్లుగా గాజుగ్లాసు సేన కుమిలిపోతోంది. అడుగడుగునా అవమానాలు పడుతూ, వాళ్ల చేతిలో దెబ్బలు తింటూ.. తిట్లు తిడుతుంటే పడుతూ.. టీడీపీ జెండాలు మోయడం తమకు అవసరమా అంటూ శ్రేణులు.. తమ అధినాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ఇప్పుడే ఇలా అవమానిస్తూ.. తన్ని తరిమేస్తుంటే.. రేపు పొరపాటున గంటా గెలిస్తే.. తమ ఆస్తులన్నీ లాక్కొని.. ఊరి నుంచి తరిమేసినా ఆశ్చర్యపోనక్కర్లేదంటూ వాపోతున్నారు.

ఇరువర్గాల మధ్య కొట్లాట

తగరపువలస: భీమిలి మండలం తాళ్లవలసలో బుధవారం రాత్రి ఇరువర్గాల మధ్య జరిగిన కొట్లాటలో అక్కరమాని ఎర్రయ్య, కొంగరాని సూరిబాబు అనే వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. మంగళవారం గంటా ప్రచార ర్యాలీలో జనసేన నాయకులను టీడీపీ నాయకులు ప్రచార రథం నుంచి కిందకు లాగివేసిన సంఘటన సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీనిని వైఎస్సార్‌సీపీ నాయకులే వైరల్ చేశారని ఆరోపిస్తూ ఎక్కువ సంఖ్యలో టీడీపీ నాయకులు అక్కరమాని ఎర్రయ్య కుమారుడు రమణ కుటుంబంపై దాడికి తెగబడ్డారు. ఈ సంఘటనలో ఎర్రయ్య తీవ్రంగా గాయపడటంతో 108లో కేజీహెచ్‌కు తరలించారు. ఈ దాడులలో మరో వర్గానికి చెందిన కొంగరాని సూరిబాబు గాయపడ్డాడు

గణబాబు బెదిరింపులకు భయపడొద్దు

ఆర్పీలు, వ్యాపారస్తులకు పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ భరోసా

గోపాలపట్నం: పశ్చిమ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గణబాబు పలువుర్ని బెదిరిస్తున్నట్టు తన దృష్టికి వచ్చిందని, ఎవరూ భయపడవద్దని వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ భరోసా ఇచ్చారు. 91వ వార్డు లక్ష్మీనగర్, రామకృష్ణానగర్ ప్రాంతాల్లో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో చాలా మంది ఆర్పీలకు తాయిలాలు ఇచ్చేందుకు యత్నించారని, అందుకు నిరాకరించిన వారిపై బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ అభిమానులపై, వ్యాపారస్తులపై, ఉద్యోగులపై గణబాబు, ఆయన అనుచరులు బెదిరించి, ఆందోళనకు గురిచేస్తున్నారని అది మంచి పద్ధతి కాదన్నారు. ఇలాంటి తాటాకు బెదిరింపులకు ఎవరూ భయపడవద్దన్నారు. మళ్లీ టీడీపీ అనుచరులు బెదిరింపులకు పాల్పడితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. వచ్చేది మన ప్రభుత్వమేనని, పశ్చిమలో ఎగిరేది వైఎస్సార్‌సీపీ జెండాయేనన్నారు. ప్రత్యర్థిలో భయం పట్టుకుంది కాబట్టే ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎమ్మెల్యేగా పనిచేసిన గణబాబు ఆధ్వర్యంలో ఒక్కటైనా మంచి పనిచేసినట్టు రుజువు చేయగలరా అని ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ సమన్వయకర్తగా వచ్చిన 19 నెలల కాలంలోనే రూ.265 కోట్లతో అభివృద్ధి చేసిన ఘనత తనదన్నారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బెహరా భాస్కరరావు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గుణిశెట్టి శ్రీనివాసరావు, 92వ వార్డు అధ్యక్షుడు అప్పలస్వామి నాయుడు పాల్గొన్నారు.



లక్ష్మీనగర్‌లో వృద్ధురాలి సమస్యను వింటున్న ఆడారి ఆనంద్‌కుమార్



మండుటెండల్లో ప్రచారం సాగిస్తూ.. కొబ్బరి నీళ్లు తాగి కాస్త ఉపశమనం పొందుతున్న వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, దక్షిణ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్, మేయర్ హరివెంకటకుమారి - డాబాగార్డెన్స్



69వ వార్డు కాపు తుంగ్లాంలో ట్రాక్టర్ డ్రైవర్‌కు కరపత్రం అందజేసి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న వైఎస్సార్‌సీపీ గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి అమర్‌నాథ్ సతీమణి హిమగౌరి - అక్కిరెడ్డిపాలెం



రామకృష్ణనగర్‌లో చిన్నారిని ముద్దాడుతున్న వైఎస్సార్ సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ - గోపాలపట్నం



వైఎస్సార్ సీపీ ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజును దీవిస్తున్న జీవీఎంసీ 45వ వార్డుకు చెందిన వృద్ధురాలు - తాటిచెట్లపాలెం



పెదజాలరిపేటలో చంటి బిడ్డను ఎత్తుకుని ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ - ఎంవీపీకాలనీ

ప్రచార పర్వం



స్వతంత్ర అభ్యర్థి నరసింహారావును గెలిపించాలని రాయపుర అగ్రహారంలో అభ్యర్థిస్తున్న అతని భార్య భారతి తదితరులు - సబ్బవరం



ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు - కొమ్మాది

విశాఖ బులియన్

24 క్యారెట్స్(10 గ్రా.)	రూ.71,510
22 క్యారెట్స్(10 గ్రా.)	రూ.65,550
వెండి(కిలో):	రూ.86,500

అసత్య ఆరోపణలు, అబద్ధాలు

- యువతను రెచ్చగొట్టేలా పవన్ వాఖ్యలు

పెందుర్తి: అవే ప్రేలాపనలు..అవే రెచ్చగొట్టే వాఖ్యలతో పెందుర్తిలో బుధవారం రాత్రి నిర్వహించిన సభలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఊగిపోయారు. ప్రభుత్వంపై నిరాధారమైన విమర్శలు చేస్తూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారు. స్థానిక వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులపై జనసేన కార్యకర్తలను రెచ్చగొట్టేలా వాఖ్యలు చేశారు. దాదాపు 40 నిమిషాల పాటు అర్థం లేని.. పొంతన లేని మాటలతో జనాన్ని 'పిచ్చెక్కించారు'. సింహాచలం దేవస్థానం పంచగ్రామాల భూ సమస్యపై అవగాహన లేని పవన్ కల్యాణ్ ఆ సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్పష్టంగా చెప్పలేకపోయారు. ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్‌పై అడుగడుగునా నిరాధారమైన ఆరోపణలు చేశారు. టీడీపీ-జనసేన కూటమి మెనిఫెస్టోలోని కేవలం రెండు హామీలు చదివి మధ్యలో వదిలేసిన పవన్..వెంటనే సినిమా పాటలు అందుకోవడంతో జనం నివ్వెరపోయారు.

జూన్ 4 తర్వాత ఎమ్మెల్యే అదీప్‌రాజ్

పవన్ కల్యాణ్ సభా వేదిక వద్దకు వచ్చే ముందు ప్రసగించిన జనసేన నాయకులు జూన్ 4న ఎన్నికల ఫలితాల తర్వాత మీ ఎమ్మెల్యే ఎవరు' అని మైక్‌లో అడిగారు. వెంటనే చుట్టూ ఉన్న జనసైనికులు 'అదీప్‌రాజ్ అదీప్‌రాజ్' అంటూ పెద్దగా అరవడంతో అంతా అవాక్కయ్యారు.

జన సమీకరణకు పాట్లు

పవన్ కల్యాణ్ సభకు జనసమీకరణ కోసం జనసేన అభ్యర్థి పంచకర్ల రమేష్‌బాబు, అతని అనుచరులు జనానికి తాయిలాలు అందించారు. మనిషికి బిరియాని, రూ.300 పంచిపెట్టారు. సభకు బీజేపీ కార్యకర్తలు దాదాపు దూరంగా ఉన్నారు.

విశాఖలో డీ డెకార్ షోరూమ్

విశాఖ సిటీ: హోమ్ ఫర్నీషింగ్స్‌లో దేశంలో అతిపెద్దదైన డీ డెకార్.. విశాఖలో తమ ఎక్స్‌క్లూజివ్ షోరూమ్‌ను సంపత్ వినాయక్ టెంపుల్ రోడ్డులో ప్రారంభించింది. ఈ స్టోర్‌లో కర్టెన్లు, అప్‌హోల్‌స్టరీ, బెడ్ అండ్ బాత్ బ్లెండ్స్, వాల్‌పేపర్లు.. ఇలా అనేక రకాల నాణ్యమైన గృహాలంకరణ ఉత్పత్తులు లభించనున్నాయి. అలాగే డీ డెకార్ రూపొందించిన ఫ్యాబ్రీకేర్ బ్రాండ్‌ను నూతనంగా ప్రారంభించారు. ఇందులో ఈజీ క్లీన్, ఇండోర్, అవుట్‌డోర్ అప్‌హోల్‌స్టరీ ఫ్యాబ్రిక్, హోమ్‌వాష్, గదులను చీకటిగా చేసే కర్టెన్లు లభించనున్నాయి. జాక్వార్డ్స్, వెల్వెట్స్, టెక్స్‌చర్లు, లినెన్స్, డిజిటల్ ప్రింట్స్, ఎంబ్రాయిడరీ ఫ్యాబ్రిక్ వంటి 10 వేలకు పైగా డిజైన్లతో అన్ని ఫర్నీషింగ్ అవసరాలకు ఏకైక గమ్యస్థానంగా డీ డెకార్‌ను ఏర్పాటు చేశారు. ఈ స్టోర్ స్టైల్ ఎక్స్‌పర్ట్ బై డీడెకార్ అనే హోమ్ స్టైలింగ్ సర్వీస్‌ను అందిస్తోంది. కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా ఫ్యాక్టరీలో తయారుచేసిన కర్టెన్లు డీ డెకార్ ఫిట్-టు-పర్ఫెక్షన్ అనే సర్వీసు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఆర్కిటెక్ట్‌లు, ఇంటీరియర్ డిజైనర్లతో కూడిన రిలేషన్‌షిప్ మేనేజర్లు కస్టమర్లకు అన్ని డిజైన్లపై సరైన రీతిలో సలహాలు ఇస్తూ క్యాటలాగ్స్ ద్వారా ఎంపికలో సరైన సహకారం అందించనున్నారు.

ఉత్తరాంధ్ర అభివృద్ధికి సహకరించండి

- గవర సంక్షేమానికి పెద్దపీట
- ఆత్మీయ సమావేశంలో బొత్స ఝాన్సీ, కె.కె.రాజు



బొత్స ఝాన్సీ, కె.కె.రాజులను గజమాలతో సత్కరిస్తున్న గవర సంఘం సభ్యులు

మర్రిపాలెం: ఉత్తరాంధ్ర అభివృద్ధికి సహకరించాలని వైఎస్సార్ సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి, ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు కోరారు. బిర్లా జంక్షన్ వద్ద ఉన్న బొత్స స్క్వేర్ హాల్లో అనకాపల్లి ఎన్నికల పరిశీలకుడు, పార్టీ సీనియర్ నాయకుడు బొడ్డేటి కాశీ విశ్వనాథం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన విశాఖ జిల్లా గవర సామాజిక సంఘీభావ సభ, ఆత్మీయ సమావేశంలో వారు పాల్గొన్నారు. కె.కె.రాజు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బొత్స ఝాన్సీ మాట్లాడుతూ గవర సంక్షేమానికి వైఎస్సార్ సీపీ కట్టుబడి ఉందన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి సీఎం జగన్ ప్రత్యేక దృష్టి సారించారన్నారు. విశాఖ ఎంపీగా పోటీ చేసే అవకాశం కల్పించిన సీఎం వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కె.కె.రాజు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర వెనుకబాటుతనానికి చంద్రబాబే కారణమన్నారు. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి షిప్‌యార్డ్ ప్రైవేటీకరణను అడ్డుకుని రక్షణ శాఖకు అప్పగించారన్నారు. గవర సంక్షేమానికి నిబద్ధత, చిత్తశుద్ధితో పనిచేస్తామని, ప్రతీ సమస్యను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయ్‌ప్రసాద్, వీఎంఆర్‌డీఏ చైర్మన్ సనపల చంద్రమౌళి, కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్, ఉత్తర నియోజకవర్గ బీసీ సెల్ ఇన్‌చార్జి బొడ్డేటి గంగ మహేష్, ఆళ్ల శివ గణేష్, గౌరీ సేవాసంఘం సభ్యులు, గవర జాతీయులు, పెద్ద ఎత్తున సామాజిక వర్గ మహిళలు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

చందనోత్సవంలో సామాన్య భక్తులకు పెద్దపీట

- చీఫ్ ఫెస్టివల్ అధికారి రామచంద్రమోహన్

సింహాచలం: అన్ని శాఖలను సమన్వయం చేసుకుని చందనోత్సవాన్ని విజయవంతం చేస్తామని దేవదాయశాఖ చీఫ్ ఫెస్టివల్ అధికారి, ఆశాఖ అడిషినల్ కమిషనర్ కె. రామచంద్రమోహన్ చెప్పారు. ఈ నెల 10న వరాహ లక్ష్మీనృసింహస్వామి చందనోత్సవం పురస్కరించుకుని సింహగిరిపై ఏర్పాట్లను ఆయన దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తితో కలిసి బుధవారం పరిశీలించారు. క్యూలైన్లు పరిశీలించి ఇంజినీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సారి అంతరాలయ దర్శనాలు కేవలం సాంప్రదాయంగా వస్తున్న వారికే గంటపాటు అందించడం జరుగుతుందన్నారు. భక్తులు క్యూల్లో నిరంతరాయంగా వెళ్లేలా చేస్తామని చెప్పారు. సామాన్య భక్తులు ఇబ్బంది పడకుండా అదనంగా క్యూలైన్లు ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు. సీసీ కెమేరాలు ఏర్పాటు చేయడంతో పాటు రాజగోపురంలో కమాండ్ కంట్రోల్ ఉంటుందన్నారు. డిప్యుటేషన్‌పై ఈ సారి 150 మందిని నియమించి మూడు షిఫ్టుల్లో వారికి విధులు కేటాయించడం జరుగుతుందన్నారు. దేవస్థానం ఈఈలు శ్రీనివాసరాజు, రాంబాబు, ఏఈవో రమణమూర్తి, ఏఈ హరి తదితరులు పాల్గొన్నారు.

బాలికపై లైంగిక దాడి

తగరపువలస : భీమిలి మండలం తాటితూరు కళ్లాలకు చెందిన సరగడ సన్యాసిరావు అనే కూరగాయల వ్యాపారి ఎనిమిదేళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. విజయనగరం జిల్లా భోగాపురానికి చెందిన బాలిక వేసవి సెలవుల సందర్భంగా తాటితూరులోని అమ్మమ్మవారి ఇంటికి వచ్చింది. మంగళవారం ఉదయం అమ్మమ్మతో కలిసి గడ్డి కోయడానికి సమీపంలో పొలంలోకి వెళ్లి చెట్టుకింద కూర్చుంది. ఇది గమనించిన సన్యాసిరావు బాలికను పిలిచి మీ తాతయ్య రమ్మంటున్నాడని ఇంటికి తీసుకువెళ్లాడు. అక్కడ ఆమె తాతయ్య లేకపోవడంతో దగ్గరలో ఉన్న మొక్కజొన్న తోటలోకి తీసుకువెళ్లి తిరిగి వారి ఇంటికి అప్పగించాడు. మీ మనుమరాలు పుష్పవతి అయిందని చెప్పి వెళ్లిపోయాడు. బాలికకు తీవ్ర రక్తస్రావం కావడంతో అనుమానం వచ్చిన బంధువులు ఆమెను ప్రశ్నించగా సన్యాసిరావు అఘాయిత్యానికి పాల్పడినట్టు తెలిపింది. దీంతో సన్యాసిరావు తమ మనుమరాలిపై లైంగికదాడికి పాల్పడినట్టు బంధువులు ఆరోపిస్తున్నారు. భీమిలి పోలీసులకు ఫిర్యాదు చేయగా నిందితుడిని అదుపులోకి తీసుకుని బాలికను పరీక్షల నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. దిశ పోలీసులు ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల మూడో తరగతి పాసైన బాలికకు తండ్రి చనిపోగా తల్లితో కలిసి ఉంటుంది. నిందితుడు సన్యాసిరావు తగరపువలస ప్రయివేట్ మార్కెట్‌లో కూరగాయాలు విక్రయిస్తుంటాడు. మూడు రోజులుగా సన్యాసిరావు బాలికలకు బిస్కెట్లు, చాక్లెట్లు ఇస్తూ మచ్చిక చేసుకుంటున్నట్టు స్థానికులు తెలిపారు.

వైఎస్సార్‌సీపీలో జనసేన కార్యకర్తల చేరిక



కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి

తగరపువలస: ఆనందపురం మండలం భీమన్నదొరపాలెం పంచాయతీకి చెందిన 100 మంది జనసేన కార్యకర్తలు బుధవారం భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో సీఎం వైఎస్ జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ముగ్ధులై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారికి ముత్తంశెట్టి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

పథకం ప్రకారమే ప్రియుడితో కలిసి భర్త హత్య

- సాలాపువానిపాలెం హత్య కేసులో మృతుడి భార్య అరెస్టు

సబ్బవరం: సాలాపువానిపాలెంలో ప్రియుడితో కలిసి శ్రీనివాసరావును అతని భార్య పథకం ప్రకారం హత్య చేయించిందని పోలీసులు గుర్తించారు. ఈ మేరకు ఆమెను బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు సీఐ పిన్నింటి రమణ తెలిపారు. వివరాలు.. శ్రీనివాసరావు హత్యకు గురికావడంతో అతని తండ్రి అప్పారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సబ్బవరం పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. పలు కోణాల్లో విచారించిన పోలీసులు మృతుడి భార్య భాగ్యలక్ష్మిని అరెస్టు చేశారు.ఆమెకు గ్రామానికి చెందిన గల్లా రవి కుమార్‌తో అక్రమ సంబంధం ఉండడంతో పథకం ప్రకారమే భర్తను హత్య చేసినట్లు పోలీసులు విచారణలో గుర్తించారు. 26వ తేదీ రాత్రి గల్లా రవి కుమార్,గరికిపాటి శ్రీహరి అలియాస్ హరీష్ ఇద్దరు కలిసి పొలానికి నీరు పెట్టడానికి వెళ్లి తిరిగి వస్తున్న శ్రీనివాసరావును మంచం కోడితో తలపై కొట్టి హతమార్చారు. ఇప్పటికే ఈ కేసులో ఏ1గా గల్లా రవికుమార్,ఏ2గా గరికిపాటి శ్రీహరి అలియాస్ హరీష్‌లను అరెస్టు చేశారు. తాజాగా భాగ్యలక్ష్మిని ఏ3గా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

ఆంధ్ర చెస్ సంఘం అధ్యక్షుడిగా సురేష్



విశాఖ స్పోర్ట్స్: ఆంధ్ర చెస్ సంఘం అధ్యక్షుడిగా ఎ.సురేష్ ఎంపికయ్యారు. మంగళవారం విజయవాడలో జరిగిన ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుల సమావేశంలో సురేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో 2024-25కు సంబంధించి రాష్ట్రస్థాయి చాంపియన్‌షిప్‌ల క్యాలెండర్‌ను ప్రకటించారు. భవిష్యత్ కార్యచరణతోపాటు ఫిడే రేటింగ్ టోర్నీలు, శిక్షణా శిబిరాల నిర్వాహణపై తీర్మానించారు.

రెండో విడత ఈవీఎంల ర్యాండమైజేషన్ పూర్తి

మహారాణిపేట: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి తూర్పు నియోజకవర్గానికి చెందిన ఈవీఎంల రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయింది. కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరంలోని బుధవారం వీసీ హాలులో ఎన్నికల సాధారణ పరిశీలకుడు అమిత్ శర్మ, తూర్పు రిటర్నింగ్ అధికారి, జేసీ కె.మయూర్ అశోక్‌తో కలిసి ర్యాండమైజేషన్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్‌లైన్ ద్వారా పూర్తి చేశారు. సంబంధిత నోడల్ అధికారులు, అభ్యర్థులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

పక్కాగా అభ్యర్థుల ఆర్థిక లావాదేవీల రిజిస్టర్లు

మహారాణిపేట: సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన రిజిస్టర్‌ను పక్కాగా నిర్వహించాలని, అన్ని కార్యకలాపాలను ప్రత్యేక బ్యాంకు ఖాతా ద్వారా మాత్రమే చేపట్టాలని విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకుడు రెంగరాజన్ స్పష్టం చేశారు. విశాఖ పార్లమెంట్ పరిధిలో పోటీ చేస్తున్న అభ్యర్థులందరితో బుధవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో ఆయన సమావేశమయ్యారు. ఎన్నికల వ్యయానికి సంబంధించిన రిజిస్టర్ల నిర్వహణ, బిల్లుల చెల్లింపు తదితర అంశాలపై వారికి అవగాహన కల్పించారు. ప్రతి అభ్యర్థి తమ చేసిన వ్యయానికి సంబంధించిన బిల్లులను అధికారులను సమర్పించాలన్నారు. రూ.10 వేలకు మించి చేసే ప్రతీ లావాదేవీ చెక్కు లేదా డీడీ రూపంలో జరగాల్సిందేనని స్పష్టం చేశారు. అభ్యర్థులు లేవనెత్తిన ప్రశ్నలకు రెంగరాజన్ సమాధానమిస్తూ వారి సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం అభ్యర్థుల ఖాతా బుక్‌లను తనిఖీ చేశారు. వాటి నిర్వహణలో అనుసరించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ నెల 6, 11 తేదీల్లో అభ్యర్థులందరూ మరో సారి వారి రిజిస్టర్లను వ్యయ పరిశీలకుల సమక్షంలో చూపించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. నోడల్ అధికారి గణపతి, పార్లమెంట్ నియోజకవర్గ ఏఈవోలు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్‌గా ప్రసాద్

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్ (కమర్షియల్)గా జి.వి.ఎస్.ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఆ బాధ్యతలు నిర్వహించిన డి.కె. మొహంతి పదవీ విరమణ చేశారు. మెటలర్జికల్ ఇంజినీర్ అయిన ప్రసాద్ ఐఐఎం కోజికోడ్ నుంచి పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ ఇన్ ఎగ్జిక్యూటివ్ మేనేజ్‌మెంట్ పూర్తి చేశారు. 1987లో స్టీల్‌ప్లాంట్‌లో చేరిన ప్రసాద్ వివిధ హోదాల్లో పని చేసి డైరెక్టర్ స్థాయికి చేరారు.

నలుగురు కుటుంబ సభ్యుల ఆత్మహత్యాయత్నం

- యువతి మృతి



మరణించిన వెంకట జయశ్రీ కల్యాణి

పీఎం పాలెం: ప్రేమ వ్యవహారంలో కుమార్తె మాట వినడం లేదని మనస్తాపానికి గురైన తల్లిదండ్రులు ఆత్మహత్యకు యత్నించగా... వారిని చూసి ఆందోళనకు గురైన పిల్లలూ ఆత్మహత్యకు యత్నించారు. ఈ ఘటనలో యువతి మృతిచెందింది. మిగిలిన కుటుంబ సభ్యులు చికిత్స పొందుతున్నారు. ఇందుకు సంబంధించి పీఎం పాలెం పోలీస్ స్టేషన్ సీఐ వై.రామకృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జీవీఎంసీ నాలుగో వార్డులోని కొమ్మాది వికలాంగుల కాలనీలో మచ్చా వెంకటేశ్వరరావు కుటుంబంతో నివసిస్తున్నాడు. నగరంలోని ఓ కంపెనీలో పెస్ట్ కంట్రోలర్‌గా పని చేస్తున్నాడు. అతనికి వెంకట శ్రీకర్ అనే 13 సంవత్సరాల కుమారుడు, శ్రీ చైతన్య కళాశాలలో డిప్లమో చదువుతున్న వెంకట జయశ్రీ కల్యాణి (19) కుమార్తె ఉన్నారు. కుమార్తె వెంకటజయశ్రీ ఇటీవల వేరే వ్యక్తితో ప్రేమలో పడింది. ఇంట్లో ఉన్నప్పుడు ఎంతసేపూ ఫోనులోనే మాట్లాడుతుండేది. ఎన్నిసార్లు మందలించినా, పలుమార్లు కౌన్సెలింగ్ ఇచ్చినా దారిలోకి రాలేదు. కుమార్తె మాట వినకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన మచ్చా వెంకటేశ్వరరావు, అతని భార్య నాగసుశీల గత నెల 30న సాయంత్రం ఎలుకుల మందు తాగేశారు. అది చూసి ఆందోళనకు గురైన వారి పిల్లలు వెంకట శ్రీకర్, వెంకట జయశ్రీ కల్యాణి కూడా ఎలుకల మందు తాగేశారు. విషయం పక్కింటి వారికి తెలియడంతో వెంటనే చికిత్స నిమిత్తం గాయత్రి ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వెంకట జయశ్రీ కళ్యాణిని కేజీహెచ్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మరణించింది. మృతురాలి తండ్రి వెంకటేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

కానిస్టేబుళ్లను పరామర్శించిన సీపీ



ఆస్పత్రిలో కానిస్టేబుల్‌తో మాట్లాడుతున్న సీపీ రవిశంకర్

విశాఖ సిటీ: ఒక కేసులో నిందితులను అదుపులోకి తీసుకొనే క్రమంలో దాడికి గురై తీవ్రంగా గాయాల పాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరు కానిస్టేబుళ్లను బుధవారం నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్ పరామర్శించారు. రెండు రోజుల కిందట సీసీఎస్‌కు చెందిన కానిస్టేబుళ్లు డి.విజయ్‌సతీష్, జి.సత్యనారాయణ ఒక నిందితుడిని అదుపులోకి తీసుకోవాలని ప్రయత్నించారు. ఈ క్రమంలో నిందితుడికి సంబంధించిన వ్యక్తులు ఇద్దరు కానిస్టేబుళ్లపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. దీంతో వారు నగరంలోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సీపీ రవిశంకర్ ఆస్పత్రికి వెళ్లి కానిస్టేబుళ్లను పరామర్శించి, గాయాల తీవ్రతను పరిశీలించారు. వారు కోలుకోడానికి ఎంత సమయం పడుతుందన్న విషయాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఇరువురి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారు పూర్తిగా కోలుకునేంత వరకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని సీపీ భరోసా ఇచ్చారు.

పని ప్రదేశాల్లో అందరికీ సమాన హక్కు



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి ఎం.వి.శేషమ్మ

విశాఖ-లీగల్: కార్మికుల మధ్య లింగవివక్ష లేదని, పని ప్రదేశాల్లో అందరికీ సమాన హక్కులు ఉన్నాయని శాశ్వత ప్రజా న్యాయ పీఠం అధ్యక్షుడు, న్యాయమూర్తి జి.వల్లభ నాయుడు అన్నారు. మే డే సందర్భంగా జిల్లా కార్మిక శాఖ, న్యాయ సేవ ప్రాధికార సంస్థ సంయుక్తంగా జిల్లా కోర్టులోని లోక్ అదాలత్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్మికులకు సంబంధించి శాశ్వత ప్రజా న్యాయ పీఠం అందిస్తున్న సేవలను విశ్లేషించారు. విశాఖ జిల్లా న్యాయ సేవ ప్రాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎం.వెంకట శేషమ్మ మాట్లాడుతూ అర్హులైన కార్మికులందరికీ ఉచిత న్యాయ సహాయం అందిస్తామన్నారు. న్యాయసేవ ప్రాధికార సంస్థ జాతీయ శిక్షకుడు రఘుపాత్రుని శ్రీనివాస్, కార్మిక శాఖ సహాయ కమిషనర్లు ఎం.సునీత, ఎస్.మోహన్ లక్ష్మి, బి.అరుణ కుమారి, వివిధ సంస్థలకు చెందిన కార్మికులు, న్యాయవాదులు, న్యాయ సేవా సహాయకులు పాల్గొన్నారు.

డయల్ యువర్ సీపీకి 17 ఫిర్యాదులు

విశాఖ సిటీ: డయల్ యువర్ సీపీ కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి చట్ట ప్రకారం సత్వరం పరిష్కరించాలని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం 11 నుంచి 12.30 గంటల వరకు సీపీ తన చాంబర్ నుంచి డయల్ యువర్ సీపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 14 మంది కాలర్స్‌తో సీపీ స్వయంగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సీపీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. మధ్యాహ్నం 12 నుంచి 12.30 వరకు వృద్ధుల కోసం కేటాయించిన సమయంలో మూడు ఫిర్యాదులు వచ్చాయి. గత నెల 15న నిర్వహించిన డయల్ యువర్ సీపీకి 37 ఫిర్యాదులు రాగా, వాటిలో 29 పరిష్కరించారు. 8 ఫిర్యాదులు పరిష్కార దశలో ఉన్నాయి. వృద్ధులకు సంబంధించి 8 ఫిర్యాదులకు గానూ అన్నింటినీ సీపీ చొరవతో పరిష్కరించినట్లు అధికారవర్గాలు తెలిపాయి.

Format C-7
(For political parties to publish in the newspapers, social media platforms & website of the party)

Information regarding individuals with pending criminal cases, who have been selected as candidates, along with the reasons for such selection, as also as to why other individuals without criminal antecedents could not be selected as candidates. (As per the Commission's directions issued in pursuance of the Order dated13.02.2020 of the Hon'ble Supreme Court in contempt petition(C) no. 2192 of 2018 in WP(C) no. 536 of 2011)

Name of Political Party : YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY
***Name of the Election : GENERAL ELECTION TO LEGISLATIVE ASSEMBLY**
Name of State/ UT : ANDHRA PRADESH
Name of the Constituency - 25 - GAJUWAKA
Name of the candidate - A.V.S.S. AMARNATH GUDIVADA

Sl. No			
1.	Criminal antecedents		
	a.	Nature of the offences	1. U/S 447,186,290 R/W 34 IPC (Booked while trying to give a representation at Collector Office Visakhapatnam) 2. U/S 309 IPC (booked while observing fast unto death demanding for creation of New Railway Zone at Visakhapatnam) 3. U/S 147, 174(a) of Railway Act (Booked while attempting Rail Roko demanding for creation of New Railway Zone at Visakhapatnam)
	b.	Case no.	1. C.C. No. 8/2021(under trial process) 2. C.C. No. 9/2021(under trial process) 3. C.C. No.293/2022 (under trial process)
	c.	Name of the Court	1. II A.C.M.M. Court Visakhapatnam 2. II A.C.M.M. Court Visakhapatnam 3. VI MM for Railways cum VI Addl. Junior Civil Judge
	d.	Whether charges have been framed or not (Yes/No)	NO
	e.	Date of conviction, if any	1. Not Applicable 2. Not Applicable 3. Not Applicable
	f.	Details of punishment undergone, if any	1. Not Applicable 2. Not Applicable 3. Not Applicable
	g.	Any other information required to be given	All the above three cases are under trial process
2	The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words)		Candidate is an Engineering graduate hailing from a political family background. He has a penchant for serving the needy and downtrodden people. Candidate wanted to dedicate himself to social service. At the age of 21 he was elected as Corporator and he was the youngest Corporator in Greater Visakhapatnam Municipal Corporation in 2007. Unsuccessfully contested as M.P. (Lok Sabha) from Anakapalli Constituency in 2014. Elected as MLA from Anakapalli in 2019 and became a Minister and has been actively engaged in serving public, throughout his career. The above three cases were booked against him, for agitating for a good cause that benefit people i.e., for creation of a New Railway Zone for Visakhapatnam etc.
3	Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words)		His grandfather and father are political leaders. Grandfather was an M.L.A., (1978) Father was an MP (1998) and M.L.A. (1989-94) besides serving as Minister. Gudivada Amarnath's family sacrificed part of their valuable lands along with others and also motivated the other landlords for setting up Public sector Industries/Factories viz., BHEL (erstwhile BHPV), Hindustan Zinc Ltd. Gudivada Family is the first family to part with some of their lands for establishing APIIC in Gajuwaka which provided employment to many and earned good name with their sincerity, honesty and hard work.


Name of Political Party : YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY
***Name of the Election : Andhra Pradesh Legislative Assembly**
Name of State/ UT : ANDHRA PRADESH
Name of the Constituency - 31 - Pendurthi Assembly Constituency
Name of the candidate - ANNAMREDDY ADEEP RAJ

Sl. No.			
1.	Criminal antecedents		
	a.	Nature of the offences	1. Sec.309 of IPC., 2. Sec.147 and 174(a) of Railways Act.
	b.	Case no.	1. F.I.R.No.402/2017, Pendurthi Police Station, Visakhapatnam. 2. F.I.R.No.C3C/1242(9) 2016, the Sub-Inspector RPF Out Post, Kottavalasa.
	c.	Name of the Court	1.C.C.No.179/2018, Principal Civil Judge, Jr.Division, Visakhapatnam. 2. C.C.No.293/2022, VI Metropolitan Magistrate For Railway Court, Visakhapatnam.
	d.	Whether charges have been framed or not (Yes/No)	YES
	e.	Date of conviction, if any	No
	f.	Details of punishment undergone, if any	No
	g.	Any other information	No

నేను 'జాతి'రత్నం.. నా మాటే శాసనం

వర్తమానం

- బేరమెంతో చెబితే రాయబేరం పెట్టేస్తా..
- ఇక చూస్కోండి.. వార్ వన్‌సైడైపోద్ది
- మా ఓట్లన్నీ మీ ఖాతాలోకే..



అప్పుడే ప్రచారం ముగించుకొని కాస్తా సేదతీరుదామని పార్టీ ఆఫీస్‌కి వచ్చారో ఎంపీ అభ్యర్థి.

ఇంతలో ముఖ్య అనుచరుడు వచ్చి.. అన్నా నిన్ను కలవడానికి బేరాలబాబు వచ్చాడు. గెలవడానికి ఏదో ముఖ్య విషయం చెబుతాడంట.. అనగానే ఆ అభ్యర్థి కళ్లల్లో గెలుపు సీన్ మెరిసింది. వెంటనే రమ్మను అని చెప్పి ఉన్న అలసటనంతా పక్కన పెట్టేసి.. బేరాలబాబు కోసం వెయిట్ చేస్తున్నాడు.

ఇంతలో లోపలికి వచ్చిన పెద్ద మనిషి.. సారూ నమస్తే నేనే బిల్డప్ బాబు. వీడు నా మనిషి సుబ్బు గాడు. మిమ్మల్ని చాలా సార్లు కలిసిన సారూ.. నా గురించి తెలియకపోతే లాస్ట్ ఎలక్షన్లో నిలబడిన ఎంపీని అడగండి. చెబుతారు. ఏరా సుబ్బిగా.. మన గురించి చెప్పారా అనగానే.. అంతేగా.. అంతేగా అన్నాడు సుబ్బుగాడు.

రావయ్యా బాబూ.. నీ కోసమే చూస్తున్నాను. ఏం తీసుకుంటావ్ టీ.. కాఫీ..

(మధ్యలోనే జోక్యం చేసుకొన్న బాబు)

ఈ ఎండలో టీ ఏంటి సార్.. మంచి కూల్ డ్రింక్ తీసుకురమ్మనండి అనగానే..

రేయ్.. బిల్డప్ బాబుకి కూల్ డ్రింక్ తీసుకు రండి అని హుకుం జారీ చేశాడు.

నాకు కూలింగ్ మజ్జిగ ఇవ్వండి సారూ అని సుబ్బు అనగానే.. నువ్వుండరా సుబ్బిగా.. పెద్ద మనిషితో మాట్లాడుతున్నాగా అంటూ బిల్డప్ బాబు చిన్నగా కసురుకున్నాడు.

అవన్నీ పక్కన పెట్టి చెప్పండి బాబూ.. ఏంటి సంగతి అని ఆదుర్దాగా అడిగాడు అభ్యర్థి.

ఆ.. ఏముంది సార్.. నేను మా కుల సంఘ ప్రెసిడెంట్‌ని. సిటీలో నేను ఫేమస్. మీకు తెలిసే ఉంటుందిగా.! ఇంతలో సుబ్బుగాడు **అంతేగా.. అంతేగా** అంటే తలుపాడు.

ఎన్నడూ ఆ ఫేస్ కూడా చూడని ఆ అభ్యర్థి.. అయోమయంలో పడినా.. దాన్ని కనిపించకుండా ఆ.. నువ్వెందుకు తెలీదు బిల్డప్ బాబూ.. నగరంలో ఎక్కడ ఉద్యమం జరిగినా.. నీ ఫొటోనే పేపర్లో కనిపిస్తుందిగా అన్నాడు.

ఆ.. అదే కదా నా గురించి తెలుసుకోకుండా మీరు ఉండలేరు. సరే పాయింట్‌కి వస్తున్నా.. నా సంఘంలో ఓ 20 వేల మంది ఉన్నారు. ఇందులో నా వర్గం 15 వేలు. వాళ్లకు నేను ఎంత చెబితే అంత. ఆ విషయం చెబుతామనే ఇలా వచ్చినా అని గంభీరంగా చెబుతూ.. నిజమే కదరా అనగానే.. వెంటనే **అంతేగా.. అంతేగా** అని సుబ్బు తలాడించాడు.

ఆ మాటలు విన్న ఎంపీ అభ్యర్థికి కౌంటింగ్ దృశ్యాలు కళ్లముందు కదలాడాయి. ఆ వార్డుకి సంబంధించిన రౌండ్ వచ్చే సరికి.. 15 వేల ఓట్ల ఆధిక్యం పెరిగినట్లు ఊహించుకున్నాడు.

సార్.. సార్... అని బిల్డప్ బాబు.. పిలుపుతో ఈ లోకంలోకి వచ్చాడు.

ఏంటి సార్.. అప్పుడే ఎంపీ కళ ఉట్టిపడుతోందని బిల్డప్ బాబు అనగానే.. ముసిముసి నవ్వులు నవ్వుతూ ఏముందీ.. అంతా నీలాంటి వాళ్ల ఆశీర్వాదం లేవోయ్ అంటూ మురిసిపోయాడు.

ఏంటి సారూ.. కేవలం ఆశీర్వాదం అని సరి పెట్టేస్తారా ఏంటి? ఆ ఓట్లన్నీ మీకే పడాలి కదా.

అదేంటి బాబూ అలా అంటావ్.. మీలాంటి వాళ్లు పక్కన ఉంటే కదా.. గెలుపు తలుపు తడుతుంది.

అందుకే సార్ నేను ఎవరి దగ్గరికీ వెళ్లకుండా మీ దగ్గరికి వచ్చాను. మీరన్నా.. మీ పార్టీ అన్నా నాకు అభిమానం.

సరే బిల్డప్‌బాబూ.. ఏం చేయాలో చెప్పు అని ఆశగా అభ్యర్థి అడిగాడు.

ఒక్కో ఓటు లెక్కన ఇచ్చారనుకోండి.. నా సంఘం వరకు నేను పంచేస్తాను. దాని బట్టి 15 వేల మందికి ఎంతిస్తారో ఓ మాటనుకుందాం.

గాల్లో లెక్కలు వేసుకోవడం ప్రారంభించాడా అభ్యర్థి. ఓటుకు రూ.1000 అనుకుంటే 15 వేల ఓట్లు.. వామ్మో కోటిన్నరా అని గట్టిగా అరిచాడు.

అదేంటి సార్.. కోటిన్నరకే ఇలా అయిపోతారా.? ఇంకా ఏలోకంలో ఉన్నారు మీరు.. ఓటుకు వెయ్యి రూపాయిలు.. ఇది 2014 మాట.. ఇంకా మీరు అప్‌డేట్ అవ్వకపోతే ఎలా.?

ఇప్పుడు 2000.. అంటే మొత్తం ఓట్లకి రూ.3 కోట్లు.. **అంతేగా.. అంతేగా** అని సుబ్బు నవ్వుతూ చెప్పాడు..

అయ్యా.. బిల్డప్ బాబూ నా మీద అభిమానం ఉంటే.. నీ మాట కాదు... నా మాటా కాదు.. ఓ కోటి రూపాయలకి ఓకే చేసుకో. గెలిస్తే.. తప్పకుండా నీకు ఏదో రకంగా సాయం చేస్తాను అని అభ్యర్థి బతిమాలాడు.

ఏంటి సార్ మీరు.. మరీ ఇబ్బంది పెడుతున్నారు. మా వర్గాన్ని అడిగి ఏ విషయమో కన్ఫర్మ్ చేస్తాను. అయినా విజయం వరించే ఓట్లు ఇల్లు వెతుక్కుంటూ వస్తే బేరాలాడుతున్నారు. ఒకసారి మీ అపోజిషన్ వాళ్లతో మాట్లాడతాను.. వారి వెర్షన్ బట్టి మీకు సపోర్ట్ ఇవ్వాలా.. వద్దా డిసైడ్ చేస్తాను అని లేవబోయాడు.

వెంటనే బిల్డప్‌బాబు చేయి పట్టుకుని ఎందుకయ్యా.. విసుక్కుంటావ్. ఫైనల్‌గా ఎంతో నువ్వే చెప్పు అని అభ్యర్థి అనగానే.. మన పార్టీ కాబట్టి 15వేల ఓట్లకు పాత పద్ధతిలోనే కోటిన్నర, నాకు ఓ పది లక్షలు కలిపి మొత్తం కోటీ 60కి ఖాయం చేసుకోండి చాలు.. మీరు ఇంట్లో ఏసీ వేసుకుని పడుకున్నా.. గెలుపు ఖాయం. ఇక చూస్కోండి.. వార్ వన్‌సైడే అని బొమ్మ చూపించేశాడు.

కాస్తా.. నసుగుతూ నీకే కోటిన్నర అంటే.. మిగిలిన వాళ్ల సంగతి ఎలాగో అర్థం కావడం లేదు. సరేలే బాబు ఏదో ఒకటి చేస్తాను. నువ్వు మాత్రం మరెవ్వరి దగ్గరకూ వెళ్లడానికి వీల్లేదని మాట తీసుకున్నాడు అభ్యర్థి.

సర్లెండి సార్ మీకు మాటిస్తున్నాను.. ఇంకెవ్వరీ్న కలవను. అడ్వాన్స్ ఎంతో కొంత ఇస్తే బయల్దేరతానని అనగానే ఓ పాతిక లక్షలు చేతిలో పడ్డాయి. వాటిని తీసుకొని బై బై చెప్పాడు బిల్డప్ బాబు.. కారులో కూర్చొని ఏరా సుబ్బిగా.. పక్క పార్టీ కేండేట్ దగ్గరికి వెళ్దాం.. కారు తియ్ అనగానే.. అంతేగా.. అంతేగా అంటూ బయలుదేరి వెళ్లిపోయారు.

(ఇదీ ప్రస్తుత ఎన్నికల హడావిడిలో ప్రతి పార్టీ కార్యాలయంలో జరుగుతున్న తంతు. ఓటర్లను ఆకట్టుకునేందుకు అభ్యర్థులు సర్కస్ ఫీట్లు చేస్తుంటే.. తాము తలచుకుంటే.. గెలుపోటములు తారుమారు చేస్తామంటూ పార్టీ నేతల వద్ద కొందరు హడావిడి చేస్తున్నారు. మాది ఫలానా సామాజిక వర్గానికి చెందిన సంఘం. మా దగ్గర వందలు, వేల మంది ఓటర్లున్నారంటూ మాటల్లోకి దిగుతున్నారు. తమ కాలనీలు, బస్తీల్లో కాస్తో కూస్తో పలుకుబడి ఉన్న చోటా మోటా నేతలంతా చిన్నపాటి సమావేశాలు ఏర్పాటు చేసి.. పెద్ద జాక్‌పాట్ కొట్టేందుకు వ్యూహరచనలు చేస్తున్నారు. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న చందంగా.. ఎన్నికలు ఉండగానే నాలుగు రాళ్లు వెనకేసుకోవాలన్నది వీరి లక్ష్యం. ప్రతి పార్టీ గట్టు ఎక్కుతూ.. స్వకార్యం చక్కబెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఎలాగైనా బేరం కుదిరితే చాలనే ఉద్దేశంతో కాళ్లకు చక్రాలు కట్టుకుని మరీ తిరుగుతున్నారు.)

– సాక్షి, విశాఖపట్నం

టక్ టక్ శబ్దం వచ్చింది.. ఎమ్మెల్యే వచ్చిండురో..!!

ఇప్పుడంటే నాలుగైదు కార్లు.. మందీ మార్బలం.. గన్‌మెన్లు.. ఓ ఎమ్మెల్యే అయినా.. ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న నాయకుడైనా వచ్చారంటే హడావిడి అంతా ఇంతా కాదు. కొందరైతే మరింత ముందుకెళ్లి.. సైరన్ కూడా వాడేస్తున్నారు. పోటీ చేస్తున్న అభ్యర్థులు పది కార్లు వెంటబెట్టుకుని వచ్చి మరీ ప్రచారం చేస్తున్నారు. కానీ.. ఒకప్పుడు ఎమ్మెల్యేగా గెలుపొందినా.. మూలాలు మరవని నాయకులూ.. గుర్రాలపై ప్రచారానికి వెళ్లిన నేతలు మన మధ్యనే తిరిగారు. నమ్మడం లేదా.! ఓ సారి ఈ స్టోరీ చదివేయండి. ఒకప్పుడు విశాఖలో పరవాడ నియోజకవర్గం ఉండేది. నియోజకవర్గాల పునర్విభజన సమయంలో పరవాడ కాస్త.. పెందుర్తి నియోజకవర్గంగా రూపాంతరం చెందింది. 1955లో మిందికి చెందిన ఈటి నాగయ్య నాయుడు పరవాడ నియోజకవర్గం నుంచి కృషి కార్ లోక్ పార్టీ (కేఎల్‌పీ) తరఫున పోటీ చేశారు. అప్పట్లో సీపీఎంకు చెందిన ఎం. వీరభద్రంపై 12,437 భారీ ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. నాగయ్యనాయుడుకు బీహెచ్‌పీవీ(ప్రస్తుతం బీహెచ్ఈఎల్) ప్రాంతంలో 50 ఎకరాల మామిడి, కొబ్బరితోటలు ఉండేవి. ఆ ప్రాంతానికి మోతుబరిగా ఉండేవారు నాగయ్యనాయుడు. ఈ తోటల్లో రెండు గుర్రాలను కూడా పెంచుకునేవారు. ఈ గుర్రాలమీదే పరవాడ నియోజకవర్గంలో తిరుగుతూ ప్రచారం చేశారు. ఎమ్మెల్యేగా విజయం సాధించిన తర్వాత కూడా.. నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లాలన్నా.. అవే గుర్రాలపై వెళ్లేవారు. గుర్రం డెక్కల నుంచి టక్.. టక్ మని శబ్దం వినిపిస్తే చాలు.. ఎమ్మెల్యే వస్తున్నారని.. ఆ ప్రాంత ప్రజలంతా ఇళ్ల నుంచి బయటకు వచ్చేవాళ్లంట. ఐదేళ్లూ గుర్రపు స్వారీతోనే ప్రజలతో మమేకమవుతూ అందరి ఆదరణను నాగయ్యనాయుడు చూరగొన్నారు. – సాక్షి, విశాఖపట్నం

మీకు తెలుసా?

ఒక్క ఓటు.. రాజకీయ నాయకుడి జీవితాన్ని మార్చేస్తుంది. ఐదేళ్ల పాటు అధికారానికి దూరంగా పెడుతుంది. ఆ నాయకుడి ఓటమి.. పార్టీ గమనాన్నే మార్చేయవచ్చు. ఇలా.. తక్కువ ఓట్ల తేడాతో విజయం సాధించిన వారు గెలుపు గుర్రాన్నెక్కితే.. పరాజయం పాలైన వారు మరో ఛాన్స్ కోసం ఎదురు చూశారు. మరికొందరు తక్కువ ఓట్లతో ఓటమి చెందిన తర్వాత కనుమరుగయ్యారు. ఆ ముచ్చట్లేంటో ఓ సారి చూద్దాం..

- 1989లో అనకాపల్లి లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు చెందిన కొణతాల రామకృష్ణ(2,99,109) టీడీపీకి చెందిన సమీప ప్రత్యర్థి అప్పలనరసింహ(2,99,100)పై కేవలం 9 ఓట్ల తేడాతో విజయం సాధించారు.
- 2004లో భీమిలి నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు చెందిన కర్రి సీతారామరాజు టీడీపీ అభ్యర్థి అప్పల నరసింహరాజుపై 241 ఓట్లతో గెలుపొందారు.
- 2009లో అరకులోయ నియోజకవర్గంలో టీడీపీకి చెందిన శివేరి సోమ కాంగ్రెస్‌కు చెందిన వంజంగి కాంతమ్మపై 402 ఓట్ల తేడాతో విజయం సాధించారు.
- 2009లో పాడేరు నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు చెందిన పసుపులేటి బాలరాజు సీపీఐ అభ్యర్థి గొడ్డేటి దేముడుపై 587 ఓట్లతో విజయం సాధించారు.
- 2009లో పాయకరావుపేటలో కాంగ్రెస్ అభ్యర్థి గొల్ల బాబూరావు టీడీపీ అభ్యర్థి చెంగల వెంకట్రావుపై 656 ఓట్ల తేడాతో గెలుపొందారు.
- చోడవరం నియోజకవర్గ అభ్యర్థి కరణం ధర్మశ్రీ స్వల్ప ఆధిక్యంతో రెండు సార్లు ఓడిపోయారు. 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ధర్మశ్రీ 1,385 ఓట్ల తేడాతో టీడీపీ అభ్యర్థి కె.ఎస్.ఎన్.ఎస్ రాజుపై, 2014లో వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన ధర్మశ్రీ.. మళ్లీ అదే అభ్యర్థి చేతిలో కేవలం 612 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. 2019లో అదే అభ్యర్థిపై 27,637 ఓట్ల మెజార్టీతో ధర్మశ్రీ (వైఎస్సార్ సీపీ) భారీ విజయం సాధించారు.

పోస్టల్ బ్యాలెట్‌తో ఫలితం తారుమారు

పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో ఫలితాలు ఒక్కసారిగా తారుమారైన ఘటన విశాఖ దక్షిణ నియోజకవర్గంలో చోటు చేసుకుంది. 2009లో కాంగ్రెస్ అభ్యర్థి ద్రోణంరాజు శ్రీనివాస్, పీఆర్పీ అభ్యర్థి కోలా గురువులు మధ్య హోరాహోరీగా పోటీ సాగింది. కోలాగురువులు గెలుపు ఖాయమై సంబరాలు చేసుకుంటున్న తరుణంలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వారి ఆశలపై నీళ్లు చల్లాయి. వాటిని లెక్కించిన అనంతరం.. గురువులపై ద్రోణంరాజు 341 ఓట్లతో గెలుపొందారు. ద్రోణంరాజు శ్రీనివాస్‌కు 45,971 ఓట్లు రాగా, గురువులకు 45,630 ఓట్లు వచ్చాయి.

– సాక్షి, విశాఖపట్నం

2	The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words)	The candidate has done some remarkable work in this constituency which made him extremely popular among common people. The candidate is known for this public service and is available for common people. Seeing his development-oriented image, the Congress party has decided to field him from this seat.
3	Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words)	The candidate was clearly ahead of all his counterparts candidates in the survey conducted by the party concerned. The cases against candidate are not of heinous nature and have been lodged to malign the popular image of the candidate.

Sd/ Lella Appi Reddy
State General Secretary
Yuvajana Sramika Rythu Congress Party